కేసీఆర్ హయాంలో అన్ని మతాలకు ఆదరణ

బర్కత్‌పురలోని చర్చిలో క్రిస్టియన్‌లకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట / కాచిగూడ / గోల్నాక, డిసెంబర్ 25 : మాజీ సీఎం కేసీఆర్ క్రైస్తవుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కుద్బిగూడలోని సెయింట్ థామస్ చర్చి, అంబర్‌పేటలోని సీపీఎల్ చర్చి, జాషువా చర్చిలలో సోమవారం క్రిస్టియన్‌ల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్‌లకు దుస్తులు ఇస్తూ, భోజనాల కోసం ప్రతి చర్చికి లక్ష రూపాయలను పంపిణీ చేయడం దేశంలోనే మొదటిసారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలను దిగ్విజయంగా నిర్వహించిందని ఆయన అన్నారు. పాస్టర్లు, నర్సింహ, జైపాల్ పాల్గొన్నారు.

● క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బర్కత్‌పుర లోని చర్చిలో సోమవారం క్రిస్టియన్‌లకు క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ.. కుల, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలను ప్రజల అభీష్టం మేరకే నిర్వహించిందని అన్నారు.

● సోమవారం అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోల్నాక కృష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై.. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రిస్టియన్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుద్బిగూడలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు

నేడు దత్తాత్రేయ జయంతి..

కాచిగూడ, డిసెంబర్ 25: లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని సాయి బాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతిని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. దత్త జయంతి సందర్భంగా ఉదయం 6 గంటలకు కాగడ హారతి, అభిషేకం, దత్తాత్రేయ వ్రతం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయ వంతం చేయాలని వారు కోరారు.

నిత్యావసర సరుకులు పంపిణీ..

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతి సందర్భంగా సోమవారం గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయి చంద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో పూజారులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు, బీజేవైఎం మాజీ నగర అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ పాల్గొన్ని పంపిణీ చేశారు. నాయకులు చిన్న, శ్రీకాంత్, సురేశ్‌కుమార్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 25

ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు

కోరంటి దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, డిసెంబర్ 25 : మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలు సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలో గల మల్లె సుబ్బయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో వీబీ ఫౌండేషన్ ద్వారా దుప్పట్లను అందజేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు, సి.కృష్ణాయాదవ్, ఇ. అజయ్‌కుమార్, శ్యాంరాజ్, చుక్కజగన్, పి. గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లకుంట కోరంటి దవాఖానలో కార్పొరేటర్ అమృతతో కలిసి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

పేదలకు అన్నదానం..

రంగానగర్‌లో పేదలకు భోజనం వడ్డిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్

కవాడిగూడ, డిసెంబర్ 25: దివంగత ప్రధాని వాజపేయి జయంతిని సోమవారం ముషీరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ముషీరాబాద్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్ హాజరై వాజపేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానంద్ ముదిరాజ్, కార్యవర్త సభ్యుడు జమాల్ పూరి నంద్, బీజేపీ ముషీరాబాద్ నియోజక వర్గం జాయింట్ కన్వీనర్ నవీన్ గౌడ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రీనారాయణ, కంచికుమార్, నాయకులు సత్యనారాయణ, ఆర్. విశ్వం పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో.. భోలక్‌పూర్ డివిజన్‌లో దళిత మోర్చా మహంకాళీ జిల్లా అధ్యక్షుడు ఇ. కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు హాజరై వాజపేయి చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు నందగిరి నర్సింహ, చంద్ర మోహన్, భోలక్‌పూర్ దళిత మోర్చా అధ్యక్షుడు ధర్మేందర్ పాల్గొన్నారు.

సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

ధర్నాచౌక్‌లో సదాలక్ష్మి చిత్రపటానికి పూల వేసి నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ, సదాలక్ష్మి కుటుంబ సభ్యులు

కవాడిగూడ, డిసెంబర్ 25: నీతి నిజాయితీ, విలువలతో కూడిన సామాన్యమైన జీవితం గడిపిన మహా నాయకురాలు టీఎన్ సదాలక్ష్మి అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీఎన్ సదాలక్ష్మి 95 జయంతి కార్యక్రమాన్ని ఆమె తనయుడు డాక్టర్ వంశీ తిలక్, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ హాజరైన బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, టీన్ సదాలక్ష్మి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేశాన్ని సంపన్న శక్తిగా తయారు చేసిన మహా వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జన్మదినంతో పాటు టీన్ సదాలక్ష్మి జన్మదినం ఒకే రోజు కావడం సంతోషకరమని అన్నారు. అదే విధంగా తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి టీఎన్ సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని లేఖ రాస్తానని ఆయన తెలిపారు. లేబర్ డిపార్ట్‌మెంట్ స్పెషనల్ చీఫ్ సెక్రెటరీ రాణి కుముదిని, ఎస్సీ కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు రాములు, ప్రముఖ రచయిత్రి గోగు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ఘనంగా క్రిస్మస్ ..

గాంధీనగర్ డివిజన్‌లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్‌వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కన్నా డైనీయల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ వీ హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 25

అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతల ఊరేగింపు

అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవం సోమవారం బీజేవైఎం నాయకుడు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం, లక్ష్మీగణపతి దేవాలయాలలో అక్షింతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 25

క్రీస్తు సువార్త ర్యాలీ..

గోల్కొండ చౌరస్తాలో చర్చి వద్ద నుంచి వివిధ ప్రాంతాల్లో క్రీస్తు సువార్త ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి, బ్రదర్ చౌహాన్, బ్రదర్ జోసఫ్ కురియన్ బ్రదర్ ఓబేద జాన్, బ్రదర్ వరుణ్ పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 25